క్లుప్తంగా

నాచినపల్లిలో మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



దుగ్గొండి: మండలంలోని నాచినపల్లిలో బతుకమ్మ చెరువు కట్టపై మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం వైభవంగా సాగింది. ఆయకట్టు రైతులంతా కలిసి చందాలు వేసుకుని చెరువు కట్టపై ఆలయం నిర్మించి మైసమ్మ విగ్రహాన్ని పంబాల పూజారుల సమక్షంలో ప్రతిష్ఠించి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమతరాజు, ఎంపీటీసీ నాగరబోయిన మమతమోహన్, ఉపసర్పంచ్ జంగా రాజిరెడ్డి, నిర్మాణ కమిటీ అధ్యక్షుడు నల్ల రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నూరి నర్సింహారెడ్డి, కోశాధికారి మట్ట మొండయ్య, ముదిరాజ్ కులస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లికి చెందిన దొనికెల రమేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, స్నేహితులు, బంధువుల ద్వారా సేకరించిన రూ.55 వేలు బాధితుడి భార్య సుజాత, కుమారుడు వర్షిత్‌లకు బుధవారం అందించారు. అందజేసిన వారిలో పులి దేవేందర్, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, వెట్టి రవికిరణ్, చింతకింది శివకృష్ణ, షరీఫ్,రాజు, కరుణాకర్, సాంబయ్య, రవి, విజేందర్, రాజు, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గంగారం: మండలంలోని మడగూడెం గ్రామానికి చెందిన బూర్క సక్కుబాయి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 10వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, జంగాలపల్లి సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ, నాయకులు ఈసం సమ్మయ్య, కోమట్లగూడెం సర్పంచ్ గొగ్గల సుగుణ, లక్ష్మయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గం సమ్మయ్య, ఉపసర్పంచ్ సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని కోబల్‌తండా శివారు మూడుగుడిసెలలైన్‌తండాలో సోమవారం అనుమానాస్పద స్థితిలో కేలోతు బాలునాయక్ మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం బాధిత కుటుంబానికి కోబలతండా శివారు లైన్‌తండాకు చెందిన దుబ్బరాములునాయక్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు చందూలాల్‌నాయక్, కార్యదర్శి బానోతు హుస్సేన్‌నాయక్ రూ. 5వేల వేలు ఆర్థిక సహాయం అందించాడు. కార్యక్రమంలో కోబల్‌తండా సర్పంచ్ కమల శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన సదస్సు



చెన్నారావుపేట : స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో బాలికలకు పోక్సో చట్టంపై లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకురాలు శోభా రవికుమార్, సీనియర్ టీచర్ సృజనలు మాట్లాడుతూ బాలబాలికలు లైంగిక వేధింపుల నుంచి రక్షించడానికి ఏర్పాటు చేసిన పోక్సో యాక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈచట్టం అమల్లోకి వచ్చి 10 సంవత్సరాలు అవుతుందన్నారు. శారీరకంగా, మానసికంగా చిన్నారులు ఆనందకరమైన బాల్యాన్ని పొందడానికి ఈ హక్కు ఉపయోగపడుతుందన్నారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది వేల మందికి అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

సమన్వయంతో పని చేయాలి

కొత్తగూడ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికారులందరు సమన్వయంతో పని చేయాలని తహసీల్దార్ రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత, ఇతర ఏర్పాట్లు, ఎన్నికల అధికారులకు సహాయ సహకారాలు అందించడంలో అన్నిశాఖల సమన్వయం అవసరం ఉంటుందన్నారు. ఓటర్లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా బీఎల్‌ఓలు పని చేయాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా కలసి పని చేయాలని కోరారు. సమావేశంలో ఏఓ ఉదయ్, ఎస్సై నగేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పోరాడాలి

గీసుకొండ : న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణను సాధించేందుకు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ప్రతి ఇంటి నుంచి హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభకు హాజరై విజయవంతం చేయాలని ఎంఎల్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొంగర పూర్ణచందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని శాయంపేట హవేలిలో ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే మహాసభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎఫ్ జనరల్ సెక్రటరీ పెండ్యాల అనిల్‌కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇనుముల పూర్ణయ్య, బిర్రు గోపాల్, టోనీ, మధు, చారిబాబు, అరుణ్, సుధాకర్, మహేందర్, పేతురు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



గీసుకొండ: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాయపర్తి: ఈనెల 11న హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ మండల ఇన్‌చార్జ్ వశపాక కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు కంతుల జంపి, ఐత యాకయ్య, కంతుల చందు, ఐత శివ, మేడ రాజు తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి: మాట్లాడుతున్న కుమార్‌మాదిగ

కాంగ్రెస్ పాలనలో నిత్యం కష్టాలే

- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

పర్వతగిరి: యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నిత్యం కష్టాలు, కన్నీళ్లే తప్ప ఏం మిగిలిందని బీఆర్‌ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మండలంలోని వడ్లకొండ, రోళ్లకల్, నారాయణపురం, సోమారం, జమలాపురం, గోరుగుట్టతండా, చౌటపల్లి, హట్యతండా, దౌలత్‌నగర్, సీకే తండా, ఇస్లావత్ తండాల్లో బుధవారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కొత్త కొత్త వేషాలతో కొంత మంది వస్తున్నారని, వారిని నమ్మి మోసపోయి గోస పడొద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాటలకు చెప్పే నాయకులకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని అన్నారు. నియోజకవర్గంలో రూ.4,354 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధిని చేశా ఆశీర్వదించి మరొక సారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అరూరి రమేష్

సమసమాజ స్థాపనకు పోరాడాలి

- సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చిర్ర సూరి

రాయపర్తి: దోపిడీ, పీడన అణచివేతలేని సమసమాజ స్థాపన కోసం ప్రజలంతా విప్లవోద్యమాల్లో భాగస్వాములై దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మైలారంలో విప్లవోద్యమ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య లక్షణాలను పాలకవర్గ పెట్టుబడిదారుల దోపిడీని విప్లవోద్యమాల ద్వారానే నిర్మూలించగలమని తెలిపారు. సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కేవలం కమ్యూనిజం ద్వారానే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు దశరథం, తాటికాయల వెంకన్న, యాకయ్య, జిల్లా రాజు, గబ్బెట మహేందర్, గాడిపెల్లి యాకన్న, గబ్బెట నాగరాజు, అనిల్, కంజర్ల వెంకన్న, గబ్బెట దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



మైలారంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు

బీజేపీలో భారీగా చేరికలు



సంగెం: మండలంలోని గవిచర్లకు చెందిన ముదిరాజ్ కులస్తులు భారీగా బీజేపీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి తెలిపారు. బుధవారం గ్రామ ముదిరాజ్ కుల అధ్యక్షుడు రావుల రఘుపతి, మాజీ అధ్యక్షుడు రావుల కుమారస్వామి, నాయకులు బల్సుకూరి నర్సయ్య, చిరుత పవన్, రావుల రాజేష్, భాస్కర్, అనిల్, దినేష్, బిక్షపతి, నర్సయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఓబీసీ కార్యదర్శి రావుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌ను సందర్శించిన విద్యార్థులు



పోస్టాఫీస్ ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నర్సంపేట: పట్టణంలోని బిట్స్, అక్షర స్కూల్ 3, 4వ తరగతి విద్యార్థులు బుధవారం ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా పట్టణంలోని పోస్టాఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు నిర్వహిస్తున్న విధులను విద్యార్థులు గమనించారు. వాటితో సమాజానికి కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ పోస్టాఫీస్ జాతీయ తపాలా వ్యవస్థలో అతి ముఖ్యమైన విభాగమన్నారు. పోస్టాఫీస్ ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంటుందని, వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్‌పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, పోస్టల్ అసిస్టెంట్ సురేష్, పోస్ట్‌మాన్లు అనూష, శ్రీకాంత్, సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నర్సంపేట : కాంగ్రెస్‌లో చేరిన వారితో దొంతి మాధవరెడ్డి



సంగెం: బుడిగజంగాల కాలనీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో రేవూరి ప్రకాష్‌రెడ్డి

నర్సంపేట: పట్టణం 11వ వార్డుకు చెందిన బత్తుల రవి, నీరటి శివ, కటారియా రఘు, ఊగ సాయిచరణ్, శాగంటి కిరణ్, మండలం నాగుర్లపల్లెకి చెందిన సర్పంచ్ కందికొండ రజితరాజహంస, పెసరు జయకృష్ణ, తనుగుల శ్రీను, నెక్కొండ మండలం బొల్లికొండకు చెందిన 100 కుటుంబాలు ఏఐసీసీ సభ్యుడు, నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఖానాపురం: మండలంలోని వేపచెట్టుతండా, కోమటిపల్లితండ, రేవతండాలకు చెందిన పలు పార్టీల నాయకులు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు.

నెక్కొండ: మండలంలోని రెడ్లవాడ, నెక్కొండ, బొల్లికొండ గ్రామాల నుంచి బుధవారం పలువురు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి దొంతి కండువా కప్పి స్వాగతించి మాట్లాడారు.

చెన్నారావుపేట: మండలంలోని పాపయ్యపేటకు చెందిన ఉద్యమకారుడు కుండె రజిత–రాములు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. నర్సంపేట రూరల్ : మండలంలోని చిన్నగురిజాలకు చెందిన కొమ్మెర రాంబ్రహ్మం బుధవారం ఏఐసీసీ సభ్యుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.

సంగెం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పోచమ్మతండాకు టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కిషన్‌నాయక్, గుగులోత్ రమేష్, సమ్మయ్య, రవి, రాజు, నరసింహ, రమేష్, సమ్మయ్య, స్వామి, కేశ్య, అనిల్, బాలరాజు తదితరులు చేరారు. గుంటూరుపల్లి బుడుగజంగాల కాలనీ, నల్లబెల్లి, పల్లారుగూడల నుంచి సుమారు 150 మంది బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



నర్సంపేట: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లె గ్రామ పార్టీ అధ్యక్షుడు పులి రమేష్‌తో పాటు పలువురు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ఎదుట నిరసన

నర్సంపేట : స్థానిక జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ శివకోటి యాదవ్ బుధవారం హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను కార్యాలయంలోకి అనుమతించగా నర్సంపేట ఇన్‌చార్జ్‌ని పార్టీ కార్యాలయంలోకి రాకుండా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో సుమారు రెండుగంటల పాటు పార్టీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. జనసేన నుంచి పోటీ చేయకుండా అడ్డుకోవడం బాధాకరం అని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వారిని అనుమతించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశాడు.



జనసేన కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న శివకోటియాదవ్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొత్తగూడ: మండలంలోని కోనాపురంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ రమాదేవి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గుళ్లెపల్లి శ్రీనివాస్, స్థానిక మహిళా సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పంటల సాగులో మెలకువలు పాటించాలి



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

గీసుకొండ : రైతులు కంది, పత్తి సాగులో మెలకువలు పాటించి అధిక లాభాలు పొందాలని జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ ఎం.రవికుమార్, ఎన్ఎఫ్ఎస్ఎం టెక్నికల్ అసిస్టెంట్స్ కె.బేబీషాలిని, ఎండీ అబిద్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని ధర్మారంలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద రైతులకు అందించిన చిరుసంచులు మినికిట్స్ కంది ఎల్ఆర్‌జీ–52 రకం ప్రదర్శన క్షేత్రాలు, పత్తి పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత పరిస్థితులలో కంది పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

బీఆర్‌ఎస్‌తోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- పరకాల బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

దామెర: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపించాలని పరకాల బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని దమ్మన్నపేట, ఒగ్లాపూర్, పసరగొండ, పులుకుర్తి గ్రామాల్లో బుధవారం గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో 24 గంటలు ఇచ్చే బీఆర్‌ఎస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు గండు రాము, కృష్ణమూర్తి, జెడ్పీటీసీ గరిగె కల్పనకృష్ణమూర్తి, మండల రైతుబంధు కోఆర్డినేటర్ బిల్లా రమణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, ఒగ్లాపూర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి, యూత్ వింగ్ అధ్యక్షుడు రాజు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్తర్, గుండా చంద్రమోహన్, సర్పంచ్‌లు కేతిపెల్లి సరోజన, మేడిపల్లి సాంబయ్య, పుల్యాల రాణిరఘుపతిరెడ్డి, గోవిందుఅశోక్, ఎంపీటీసీ సంధ్య పాల్గొన్నారు.



దామెర : మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు: రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో రామరాజ్యం నడుస్తుందని, కాంగ్రెస్ వస్తే రాక్షసపాలనే నని ఏది కావాలో ప్రజలు ఆలోచన చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంతో పాటు మండలంలోని కామారం, తిరుమలగిరి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

శాయంపేట : వాకింగ్‌కు వెళ్లివస్తూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన కందగట్ల కుమారస్వామి బుధవారం తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన బాసాని రామకృష్ణ(హరీష్) పొలం పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తూ అతన్ని ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో కుమారస్వామికి ఎడుమ కాలు విరుగగా రామకృష్ణకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించారు. అంబులెన్స్ ఆత్మకూరు నుంచి ఆలస్యంగా రావడంతో క్షతగాత్రులు గాయాలతో రోడ్డుపైనే ఉన్నారు. సంఘటన స్థలానికి అంబులెన్స్ చేరుకోగానే క్షతగాత్రులను ఎంజీఎంకు తరలించారు.

మండల సభ వాయిదా

గూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం సభ్యులు హాజరుకానందున వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ సుజాత తెలిపారు.

ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు

పర్వతగిరి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని కొట్టిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. విద్యార్థి తండ్రి యాకోబు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో ఎస్‌కె.ఆరిఫ్ 6వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి ప్రేయర్‌లో వెనుకకు తిరిగావని పీఈటీ పుల్ల అనిల్ కుమార్ తీవ్రంగా కొట్టడంతో గాయాలయ్యాయని తెలిపాడు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రధాన పార్టీలు బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు కొంతమంది ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు బుధవారం నామినేషన్లు అందించారు. వీరితో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



వర్ధన్నపేట : ఎంసీపీఐ(యూ) తరఫున నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న సావిత్రి



వర్ధన్నపేట : నామినేషన్ సమర్పిస్తున్న మురళీకృష్ణ



నర్సంపేట: నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న బాబు



నర్సంపేట: నామినేషన్ వేస్తున్న ప్రతాప్‌రెడ్డి



పరకాల : నామినేషన్ వేస్తున్న యువరాజ్ సంగేకరి (విద్యార్థి రాజకీయ పార్టీ)

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు అవగాహన అవసరం

- ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్

పరకాల: విద్యార్థి దశ నుంచే సమాజంలో ఉండే సమస్యలపై ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష్‌కుమార్ అన్నారు. ముందు వరుసలో ఉండటం వలన సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థుల కోసం చేపట్టే తొలిమెట్టు కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమం అన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో, సొంత గ్రామాల్లో సేవచేసే అవకాశం తొలిమెట్టు ద్వారా రావడం చాలా అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జి.ఓదేలు, అధ్యాపకులు డాక్టర్ ఎం.అరుణ, డాక్టర్ ఎల్.ఇందిరాదేవి, ఆర్.కుమారస్వామి, డాక్టర్ వి.రాజయ్య, అశోక్‌మోరె, ఎం.రవికుమార్, ఎ.అనిల్‌కుమార్, సుస్మిత, రాజశ్రీ, సంజయ్‌కుమార్, స్వప్న, శ్రీనివాస్, రఫీ, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్

ఒకరి రిమాండ్

శాయంపేట : ప్రకృతిలో ఆహ్లాదంగా తిరిగే నీటికాకిని చంపిన ఘటనలో వ్యక్తిని రిమాండ్‌కు పంపించినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బంక కిరణ్ అక్టోబర్ 24న నీటి కాకిని వేటాడి చంపి వండుకొని తిన్నాడని సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిందన్నారు. డీఎఫ్ఓ ఆదేశాల మేరకు అతని ఇంట్లో సోదాలు చేయగా అతని సెల్‌ఫోన్‌లో ఫొటోలు, కాకిని చంపిన కత్తిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

దామెర: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని డీడబ్ల్యూఓ మధురిమ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా పలువరికి అవగాహన కల్పించిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఆయుధం ఓటుహక్కు అన్నారు. అర్హులైన ఓటర్లు అందరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేసి తమకు ఇష్టమైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాసరావు, పరకాల ప్రాజెక్టు సీడీపీఓ భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి, బీఎల్‌ఓలు రజిత, వనజ, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, మహిళలు